విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 13/2, 1/2 బాలాజీ నగర్, కల్లీ కాలనీ వార్డు సచివాల యాలను కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాల లోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎన్‌డిజి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను,యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు పూర్తిచేయాలని లని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు1వడివిజను కల్లీ కాలని సమీపంలో రేపు నిర్వహించనున్న "జగనన్న సురక్ష" కార్యక్రమ ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. జగనన్న సురక్ష పథకం పారదర్శకంగా అందరికీ చేరువయ్యేలా ప్రతి సచివాలయం సెక్రెటరీ కృషి చెయ్యాలి అని కమిషనర్ సూచించారు.అనంతరం చిల్డ్రెన్స్ పార్కు సమీపంలో స్పందన ఫిర్యాదును టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఫిర్యాదులను పూర్తిస్థాయిలో విచారణ జరిపి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు అందించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించిన ఎస్పీ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: పోలీసు సిబ్బంది సమస్యలపై ప్రతి శుక్రవారం నిర్వహించే "పోలీస్ వెల్ఫేర్ డేను జిల్లా పోలీసు కార్యలయంలో నిర్వహణ. పదవీవిరమణ పొందిన అధికారుల పెండింగ్ ఇంక్రిమెంట్స్ సమస్యనే అలసత్వం లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది, డిజర్సన్, అనారోగ్యం, బదిలీలు, ప్రమోషన్స్, క్రమశిక్షణ చర్యలు, పదవీ విరమణకు దగ్గరగా సర్వీసుకు సంబంధించిన అర్జీలను సిబ్బంది నుండి స్వయంగా స్వీకరించి, నిశితంగా పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, మహిళా కానిస్టేబుల్స్ సమస్యల అర్జీలపై సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి: డాక్టర్ సాంప్రసాద్

విశాలాంధ్ర-ఉదయగిరి: యువత మత్తుకు దూరంగా ఉండాలని డాక్టర్ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వెంక రెడ్డి జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ కాలేజీ విద్యార్థులు పొగాకు బీడీ సిగరెట్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. వాటి వల్ల కలిగే నష్టాలను వివరించారు ఫట్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పివి రమణయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వలన నేటి యువత చెడిపోతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. సమాజంలో మార్పు తేవలసిన యువత మత్తు పదార్థాలకు బానిసై వ్యక్తిగత జీవితాలు బుగ్గిపాలు చేసుకుంటున్నారని అన్నారు కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ఆంజనేయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: 2022-23 గాను 10వ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన అగ్నికులక్షత్రియ, వన్నెకులక్షత్రియ విద్యార్థులకు, జులై 2వ తేదీన ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు, అగ్నికులక్షత్రియ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు స్థానిక మూలాపేట శివాలయం సెంటర్ లోని శ్రీ వీరశైవ కల్యాణమండపం లో బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. అగ్నికులక్షత్రియ, వన్నెకులక్షత్రియ విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు మరిన్ని వివరాల కోసం 8985637954 ను సంప్రదించాలని కోరారు. నిర్వహించనున్న ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి కులప్రముఖులు, సంఘ శ్రేయోభిలాషులు, జిల్లా, శాఖా సంఘాల కార్యవర్గ సభ్యులు, విద్యార్థి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ చేసిన వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: మండలం లోని ఒగూరు గ్రామానికిశుక్రవారం నెల్లూరు జిల్లా స్పెషల్ ఆఫీసర్ మరియు వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ హరి కిరణ్ గ్రామంలోని రైతు భరోసా కేంద్రం ను తనిఖీ చేసి అన్ని రిజిస్టర్, కియోస్క్ మిషన్ ఫంక్షన్ మరియు రైతులకు ఖరీఫ్ రబీ 2022 లోపంట నమోదు చేసిన తర్వాత ఇవ్వవలసిన రసీదు గురించి తెలుసుకొని, ఇవ్వని వారికి వెంటనే ఇవ్వమని తెలియజేశారు. అలాగే బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు వారి యొక్క సర్వీస్ కాంట్రాక్ట్ ను శాశ్వతం చేయాలని, సాలరీ స్కేలు పంచాలని వినతి పత్రం సమర్పించారు తదుపరి సచివాలయం , అంగన్వాడి సెంటర్, జగనన్న పేదలకు ఇళ్ల కాలనీలు, పశు వైద్య శాఖను, పాల కేంద్రాలను మరియు స్కూల్ సెంటర్ లను పరిశీలించడం జరిగినది. పై కార్యక్రమంలో సబ్ కలెక్టం శోభిక, జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్ రాజు మండల అభివృద్ధి అధికారి విజయ్ శంకర్ , కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్. అనసూయ మండల వ్యవసాయాధికారి రాము మరియు మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

లోకేష్ గురించి మాట్లాడే అర్హత అనిల్ కు లేదు

-నియోజకవర్గ టిడిపి ఇంచార్జి సుబ్బానాయుడు

విశాలాంధ్ర - కావలి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురించి మాట్లాడేంత అర్హత మాజీ మంత్రి అనిల్ కు లేదని, నువ్వు ఒకటి అంటే మేము వంద మాటలు మాట్లాడగలమని నోరు అదుపులో ఉంచి మాట్లాడకపోతే తాట తీస్తామని కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం వరగలి గ్రామంలో జరుగుతున్న సందర్భంగా సుబ్బానాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో కావలి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర ఘనంగా నిర్వహించబోతున్నామని, మా నియోజకవర్గ ప్రజలు ఎప్పుడెప్పుడు పాదయాత్ర కావలికి విచ్చేస్తుందోనని ఎదురు చూస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా ఇటీవల కాలంలో రెచ్చిపోయి మాట్లాడిన అనిల్ పై ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, పార్టీ ముఖ్య నేతలు పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామరెడ్డి, డి.కృష్ణ, అల్లూరు మండల పార్టీ ముఖ్య నాయకులు బీద గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవసరమైన వ్యవసాయపరమైన సేవలు అందిస్తున్నాం: మంత్రికాకాణి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: రాష్ట్రంలో 10778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు సకాలంలో అందజేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. 2023 ఖరీఫ్ లో ఎరువుల సరఫరాపై అన్ని రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రిమాన్సుక్ మాండవియా నిర్వహించగా, మన రాష్ట్రం నుండి వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి 2వేలు జనాభాకు ఒక రైతు భరోసా కేంద్రం ఉండేలా, రాష్ట్రంలో 10778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన అని వ్యవసాయపరమైన సేవలు అందిస్తున్నారని కేంద్రమంత్రికి వివరించారు.2023 ఖరీఫ్ సీజన్లో రాష్ట్ర వ్యాప్తంగా 34.39 లక్షల హెక్టార్లలో వరి, వేరుశనగ, పత్తి, కంది, ఇతర పంటలు సాగు చేస్తున్నట్లు చెప్పారు. 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 11.98 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సమకూర్చగా, 2.41 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందజేయగా, ఇంకా 9.57 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వ ఉన్నట్లు చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ ఏడాది 10.5 లక్షల మెట్రిక్టన్నుల ఎరువులను అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. 1.56 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతు భరోసా కేంద్రాలు, మార్క్ ఫెడ్ ద్వారా నిలువ చేసి, రైతు ముంగిటకే అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతులకు అవగాహన సదస్సులు కల్పిస్తూ, నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలు జరగకుండా విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే నానో ఫెర్టిలైజర్స్ వినియోగం పెంచడానికి రైతు భరోసా కేంద్రాల ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి ఆలోచనా దృక్పథం మేరకు రైతులకు అవసరమైన ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందు వరుసలో ఉందని తెలిపిన మంత్రి వివరించారు. రైతుల వ్యవసాయ అవసరాలకు అవసరమైన వివిధ రకాల ఎరువులను సకాలంలో తగినంతగా సరఫరా చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి గోవర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి: బొల్లినేని

విశాలాంధ్ర-ఉదయగిరి: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గం లో జులై నెల 10 11 తేదీలలో జరగనున్న యువగడం పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర జరిగింది ఈ సందర్భంగా బుల్లినేని మాట్లాడుతూ పట్టణంలోని ముస్లింలు ఎస్సీలు మేకపాటి కుటుంబాన్ని ఇప్పటివరకు బ్రహ్మాండంగా ఆదరించాలని రానున్న ఎన్నికల్లో ఆ కుటుంబం నుంచి ఎవరు పోటీ చేసిన ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారు అని అన్నారు తెలుగుదేశం పార్టీ ముస్లింలకు ఎప్పుడు అండగా ఉందని తెలిపారు అప్పట్లో గుజరాత్ లో జరిగిన మరణకాండను వ్యతిరేకిచ్చిన ఏకైక నాయకుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని అన్నారు రాష్ట్రంలో ఉద్యోగస్తులకు ఒకటో తేదీ జీతాలు చెల్లించిన ఘనత తెదేపాకు చెందుతుంది అని అన్నారు నియోజకవర్గం దిక్కుమొక్కులు లేనివిధంగా ఉందని విమర్శించారు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పథకాలు పాటు సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు కావలి ఉదయగిరి బద్వేలు సీతారాంపురం హైవే రోడ్లను తాము మంజూరు చేయించా మన్నారు అదేవిధంగా వింజమూరు ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి చేశామన్నారు నీరు చెట్టు పథకం ద్వారా నియోజకవర్గంలోని 670 చెరువులు మరమ్మత్తు చేయించామని 4687 గృహాలను నిర్మించామని అన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియోజక వర్గంలో ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదన్నారు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో 1000 చెక్ డ్యామ్ లు నిర్మించినాము వీటివల్ల భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు స్వాతంత్రం వచ్చినప్పుడు నుంచి నియోజకవర్గంలో 5 విద్యుత్ సబ్ స్టేషన్ లు ఉంటే ఎమ్మెల్యేగా మరో ఏడు సబ్ స్టేషన్లు అదనంగా నిర్మించాలని కరెంట్ కష్టాలు తీర్చిన ఘనత ప్రభుత్వం ఉందని అన్నారు రాజధాని అమరావతి పోలవరం జలాశయాన్ని పరిస్థితి ప్రజలు ఆలోచించాలన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒకే ఒక ఛాన్స్ అని ప్రజలను పాతాళానికి తొక్కేశాడని ఇలాంటి దుర్మార్గుడ్ని ఎంత తొందరగా ఇంటికి పంపిస్తే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు రాష్ట్ర విభజన జరిగి రెవిన్యూ లోటున్నప్పటికీ చంద్రబాబు నాయుడు ప్రజా రంజక పాలన చేశారని తెలిపారు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 12.5 కోట్ల రూపాయలు నియోజకవర్గానికి తెచ్చానని ఆయన తెలిపారు తెదేపా నాయకులు మన్నెం వెంకట్ రెడ్డి అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసినందున అభినందనలు విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎవరి సహకారమైన తీసుకుంటామని బడుగు బలహీన వర్గాలను ఆదుకునే వారిని ఎప్పుడు తెదేపా అండగా ఉంటుందని అన్నారు తెదేపా ప్రభుత్వం చివరి రోజుల్లో కొన్ని బిల్లులు ఆగిపోయి కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారని అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మొదటి బిల్లు రాక ఇప్పటివరకు అల్లాడిపోతున్నారని అన్నారు రానున్న రోజుల్లో నియోజకవర్గంలో భారీ ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం లోకి వలసలు ఉంటాయని అన్నారు వైసిపి కార్యకర్తలను చూస్తే చాలా జాలి వేస్తుందన్నారు వైసిపి ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రి బాగున్నారు కార్యకర్తలు నష్టపోయారని అన్నారు మొదటిగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వైసిపి పార్టీ కార్యకర్తలు 35 మంది తెలుగుదేశం పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు బొల్లినేని వీరిని సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు వెంకటస్వామి మన్యం వెంకట్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ తెదేపా నాయకులు జి ఓబుల్ రెడ్డి సందానే ఖాన్ సా నల్లి పోగు రాజా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు

లోకేష్ పాదయాత్ర ఒక ఫ్లాప్ షో: కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:నెల్లూరు జిల్లా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు జీవితం అబద్దాలమయం. జీవితంలో ఎప్పుడూ నిజాలు చెప్పని వ్యక్తి చంద్రబాబుప్రపంచంలో ఏ మంచి జరిగినా అన్ని తన ఖాతాలో వేసుకోవడం అతనికి అలవాటు.హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ పెట్టాను కాబట్టే, సత్య నాదేళ్ల మైక్రో సాఫ్ట్ లో సీఈఓ గా ఎదిగారని చంద్రబాబు బ్రగల్బాలు పలుకుతున్నాడు.నాదెళ్ల జీవితం ఇంటర్నెట్ తెలుగులో అందరికీ అందుబాటులో ఉంది. 1992లోనే మైక్రోసాఫ్ట్ లో సత్య నాదెళ్ల చేరారు.అప్పటికి చంద్రబాబు కు వెన్నుపోటు పొడిచి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కూడా కాలేదు.మైక్రోసాఫ్ట్ కూడా రాలేదు.ఇది అందరికీ తెలిసినా చంద్రబాబు అబద్దాలు చెప్పడంలో దిట్టా అని ప్రజలకు అర్థమవుతుంది. ఏమి జరిగినా అంతా తనవల్లే అని గొప్పలు చెప్పుకోవడం చంద్రబాబు కు అలవాటేఅబద్దానికి ప్యాంటుషర్ట్ వేస్తే అదే చంద్రబాబు దేశంలో జాతీయ రహదారులు వేసే విషయాన్ని కూడా తానే మాజీ ప్రధాని వాజ్‌పేయ్‌కు చెప్పానని కూడా చెప్పుకుంటున్నాడు. చంద్రబాబు అధికారం కోసం మతి భ్రమించి మాట్లాడుతున్నాడు.ఓటుకు నోటు కేసులో చంద్రబాబు మాట్లాడిన విషయం చూస్తే చంద్రబాబు ఇంగ్లీష్ ఎలా ఉంటుందో తెలుస్తుంది.చంద్రబాబు లాగా ఇంగ్లీష్ మాట్లాడితే మన పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరా.మన పిల్లలకు మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు ఇంగ్లీష్ మీడియంను జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొస్తే దానిపై విమర్శలు చేస్తున్నాడు. వైసిపి మీద చార్జ్ షీట్ వేయడానికి టిడిపి నేతలకు ఏం అర్హత ఉంది.టిడిపి నేతల లాగా మేము మేనిఫెస్టోను దాచలేదు. ఇంటర్నెట్నుంచి తొలగించలేదు మ్యానిఫెస్టోను చేతిలో పట్టుకొనిఇంటింటికి వెళ్లి ఏ ఏ పథకాలు వచ్చాయనే విషయాన్ని ఆరా తీస్తున్నాం.చంద్రబాబు ఏ రోజైనా మేనిఫెస్టోకు సంబంధించి మాట్లాడాదా!650 వాగ్దానాలు ఇచ్చి 10 శాతం కూడా అమలు చేయలేదు.నవరత్నాలు ఇస్తామని చెప్పి అన్ని అమలు చేస్తున్నాంటిడిపి నేతలు కోరుకున్న గ్రామానికి వెళ్లి మీ హయాంలో, మా హయాంలో ఎన్ని పథకాలు అమలయ్యాయో తెలుసుకుందాం.చంద్రబాబు అచ్చన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం లేదా టెక్కలికి వెళ్లి చూద్దాం.టిడిపి మేనిఫెస్టో ఎలా అమలైందో.. వైసీపీ మేనిఫెస్టో ఏవిధంగా అమలైందో తెలుసుకుందామా..జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారిని విచారిద్దాం.. సంక్షేమ పథకాలు ఎన్నిఅందాయో కనుక్కుందాం చంద్రబాబు, అచ్చెన్నాయుడులకు చీమూనెత్తురు ఉంటేనా సవాల్ ను స్వీకరించాలి..యువ గళం పేరుతో పాదయాత్ర చేస్తూ, సెల్ఫీలు తీసుకుంటున్నా సిల్లీ ఫెల్లో లోకేశంబిందు సేద్యం కు రూ. 1,250 కోట్లు ఇచ్చామని చెప్తున్నావు చంద్రబాబు దిగిపోయే సమయానికి రూ800 కోట్ల బకాయిలను పెట్టాడు. చంద్రబాబు ఇవ్వాల్సిన బకాయిలతో కలిపి రూ.2 వేల కోట్లను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చింది. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో బిందు సేద్యం అమలులో రాష్ట్రానికి కేంద్రం అవార్డును ఇచ్చింది. దేశంలోనే మొదటి 10 స్థానాల్లో ఆంధ్ర రాష్ట్రంలోని నాలుగు జిల్లాలు ఉన్నాయిచంద్రబాబు హయాంలో ఎప్పుడైనా అవార్డులు వచ్చాయాలోకేష్పాదయాత్ర ఒక ఫ్లాప్ షో గా మారింది.నెల్లూరు జిల్లాలో జనాదరణ లేక, లోకేష్ గ్రామాలలోకి వెళ్ళకుండానే ముఖం చాటేస్తున్నాడు.సర్వేపల్లిలో లోకేష్ యాత్రకు జనం రాక పోవడంతో, తెలుగుదేశం నాయకులు కూలీలను పెట్టి, సన్నాహాలు చేస్తున్నారుజగనన్న సురక్ష వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తారు. వారోత్సవాల్లో జిల్లా స్థాయి అధికారుల నుండి వాలంటీర్ల వరకు పాల్గొంటారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు సంపూర్ణంగా, సమగ్రంగా సేవలు అందిస్తుంది.

డిగ్రీ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు 'ఎమ్మెస్సార్'

విశాలాంధ్ర - కావలి: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ, ప్రతి విద్యార్థిని అత్యుత్తమ స్థానంలో నిలపడంలో సఫలీకృతమవుతున్న డిగ్రీ కళాశాలగా కావలి పట్టణంలోని మాగుంట సుబ్బరామరెడ్డి (ఎంఎస్ఆర్) డిగ్రీ కళాశాల గుర్తింపు తెచ్చుకున్నది. కావలి పట్టణంలో 30 సంవత్సరాల క్రితం, దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామరెడ్డి ప్రారంభించిన ఎమ్మెస్సార్ కళాశాల నేడు ఎంతో మంది విద్యార్థుల కలలను సాకారం చేస్తున్నది. విద్యార్థులపై చూపే శ్రద్ధ, వారి రక్షణ, ఫలితాలు, క్రీడల్లో శిక్షణ, ఉద్యోగ కల్పనే నేడు కళాశాలను అత్యున్నత స్థానంలో ఉంచాయనడంలో సందేహం లేదు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ నూతన కోర్సులతో, అత్యాధునిక టెక్నాలజీ తో విలువలతో కూడిన విద్యను అందిస్తూ అనేక బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగాలు కల్పిస్తూ, ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు భరోసా, ధైర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. పెద్ద పెద్ద నగరాలకే పరిమితమైన బిసిఎ, బిబిఎ కోర్సులను విద్యార్థులకు అందిస్తున్నామని, ఈ ఏడాది నుండి నూతనంగా బిసిఎ (డేటా సైన్సు) కోర్సు కళాశాలలో ప్రారంభించినట్లు తెలిపారు. నిష్ణాతులైన అధ్యాపకులతో భోదన అందిస్తూ, అత్యాధునిక లాబొరేటరీలలో ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. బహుళ జాతి కంపెనీల ద్వారా కళాశాలలోనే క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ వారి ద్వారా విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందిస్తున్నామని తెలిపారు. కళాశాలలో ఆహ్లాదకర వాతావరణం కోసం టెక్ ఫెస్టివల్, ఫుడ్ ఫెస్టివల్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నామన్నారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు మరుగున పడిపోకుండా ప్రతి పండుగ సమయంలో వాటి విశిష్టతను తెలియజేసి, రంగ వల్లులు, సాంప్రదాయ వస్త్రధారణ వంటి పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా జరుగుతున్నాయని, చివరి తేది జులై 5 అని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి డిగ్రీ విద్యలో సమూల మార్పులు వచ్చాయని, సింగల్ మేజర్ సబ్జెక్ట్ గా కోర్సులు రావడం జరిగిందన్నారు. అడ్మిషన్ విషయంలో సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 08626 243281 లో సంప్రదించవచ్చని తెలిపారు.

పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

-ఆత్మీయ సదస్సులో టోనీ బాబు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జనసేన నేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్తామని, అమూల్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పి.టోని బాబు పేర్కొన్నారు. స్థానిక టౌన్ హాల్ రీడింగ్ రూమ్ లో గురువారం అమూల్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ సదస్సులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు టోనీ బాబు మాట్లాడుతూ సుమారు గత పది సంవత్సరాల నుంచి జిల్లా వ్యాప్తంగా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. అలాగే జనసేన పార్టీలో క్రియాశీలకంగా పనిచేశానని తెలిపారు. తమకు పవన్ కళ్యాణ్ ఆశయాలే ఆదర్శమని అన్నారు. గత పది సంవత్సరాలుగా సుదీర్ఘ సేవ, రాజకీయ అనుభవాలను, కష్టాలను, బాధలను పలు కార్యక్ర మాలలో పంచుకున్నామని తెలిపారు. రాజకీయంగా ఏటువంటి పరిస్థితులు ఎదురైనప్పటికీ వాటిని సంతోషంగా స్వీకరిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. జనసేన పార్టీ తనపై నమ్మకాన్ని నిలబెట్టు కునేలా, జనసేన పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి

విశాలాంధ్ర -నెల్లూరు బ్యూరో: నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కూల్ బస్సుల్లో అధిక సంఖ్యలో విద్యార్థులను బస్సులో ఎక్కిస్తున్నరని బస్సు పరిమితికి మించి ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థల వ్యాపారమైన స్థానిక బీవీనగర్ ఆర్టీవో ఆఫీస్‌లో ఆర్టీవోకి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ , అధికారులకు జిల్లాలో పలు ప్రైవేటు స్కూలు కళాశాల నడుపుతున్న బస్సులు పరిస్థితిని గురించి తెలియజేశారు నాసిరకమైన బస్సులను వెంటనే సీజ్ చేయాలని మరియు ఫిట్నెస్ లేకుండా ఉన్న బస్సులను సీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీహర్ష సిటీ కార్యదర్శి వి నరేంద్ర సిసింద్రీ లు పాల్గొన్నారు.

మంత్రి కాకానితో మేకపాటి భేటీ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ఉదయగిరి నియోజక వర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు ఈ సందర్భంగా ఉదయగిరి కి సంబంధించిన పలు రాజకీయ అంశాలను వారు చర్చించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి కాకాని పేర్కొన్నారు.

నాడు నేడు పనులు పరిశీలన

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని గడ్డం వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పట్టణంలోని ప్రాథమిక పాఠశాల(దళితవాడ) పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను స్థానిక మండల విద్యాధికారి (1)షేక్ మస్తాన్ వలి శుక్రవారం పరిశీలించారు. అనంతరం మనబడి నాడు నేడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ హనుమంతరావు పదవీ విరమణ చేసిన సందర్భంగా ఘనంగా ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హనుమంతరావు వృత్తియే దైవంగా భావించి విధులు నిర్వహించారని కొనియాడారు. ఎల్లవేళలా నిబద్ధతతో పనిచేసే మనబడి నాడునుడు కార్యక్రమం జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తిచేశారా సహకరించారని అన్నారు. పాఠశాలలో నాడు నేడు పనులు నాణ్యత ప్రమాణాలతో జరుగుతున్నాయంటే ఆయన కృషి ఎంతగానో ఉందని అన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావును శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్ మండల వెల్ఫేర్ అండ్ అసిస్టెంట్ లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

తూర్పు యర్రబల్లిలో రెండు తలలతొ పుట్టిన లేగ దూడ

విశాలాంధ్ర-కొండాపురం: కొండా పురం మండలంలోని తూర్పు యర్రబల్లి గ్రామంలో రెండు తలలు ఉండే లేగదూడ పుట్టింది. ఆగ్రామానికి చెందిన కందవరపు రోశయ్య అను రైతుకు సంబంధించిన గేదెకు రెండు తలల లేగదూడ జన్మించడం జరిగింది. జన్మనించిన ఒక గంట లోనే చనిపోయింది. ఈ దూడకు నాలుగు చెవులు, నాలుగు కళ్ళు ఉన్నాయి.విచిత్రంగా పుట్టిన ఈ దూడను చూడడానికి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు చూచి వెళ్లారు.

టిడిపి మేనిఫెస్టోను గడపగడపకు చేరవేస్తున్న కాకర్ల

విశాలాంధ్ర-వరికుంటపాడు: నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా మేనిఫెస్టోను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ మేనిఫెస్టోలో మహిళలకి పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించేలా సిద్ధం చేశారని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం యువ నాయకులు కాకర్ల సురేష్ తెలిపారు. వరికుంటపాడు మండలంలోని పలు గ్రామాల్లో కాకర్ల ట్రస్ట్ సభ్యులు తెలుగుదేశం నాయకులు గడపగడపకు వెళ్లి రానున్న రోజుల్లో పేద ప్రజలకు ఎన్నో విధాలుగా మేలు చేకూరేలా తెలుగుదేశం ప్రభుత్వం చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నెల్లూరు టిడిపి పార్లమెంట్ అధ్యక్షునితో నారాయణ భేటీ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో::టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తో మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ నేత పొంగూరు నారాయణ శుక్రవారం నెల్లూరు హరినాథపురం నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి అనంతరం పార్టీ కండువా వేశారు. నెల్లూరు జిల్లా రాజకీయ అంశాలతో పాటు యువ గళం పాదయాత్ర పై వారు చర్చించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది స్థానాలు గెలిచే లక్ష్యంతో వారి అడుగులు పడుతున్నాయి. వారితో పాటు అబ్దుల్ జలీల్ ఉన్నారు.

ఉపాధిహామీ పనులు పరిశీలించిన ఏపిడి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: జాతీయగ్రామీణ ఉపాధిహామీ పనులను కందుకూరు క్లస్టర్ ఏ.పీ.డీ సంజీవరావు పరిశీలించారు. మండలంలోని నేకునాం పురం గ్రామంలో జరిగే ఉపాధి హామీ పనులను శుక్రవారం ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును గురించి కూలీలను అడిగితెలుసుకొని కూలీలకు తగుచూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులకు మీరు ఎన్ని గంటలకు వస్తున్నారు ఎంత వేతనం వస్తుంది అని వివరాలు కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి కూలీలు ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎండ తక్కువగా ఉన్న సమయంలోనే పనులు ముగించుకొని ఇంటికి వెళ్లాలని పేర్కొన్నారు.కనీసం 4.00గంటలకు తగ్గకుండా పనులు చేసి ప్రభుత్వం నిర్దేచించిన కొలతల ప్రకారం పనులు చేసుకొని ప్రభుత్వం నిర్ణహించిన 272రూపాయలు కూలి పొందాలని అన్నారు. ఉపాధి హామీ పనులు నాణ్యతగా ఉండాలని అన్నారు పనులవిషయంలో రాజీ పడవద్దని చూచించారు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని పీల్డ్ అసిస్టెంట్ కొల్లూరి ప్రసన్న శ్రీనివాసులు ని ఆదేశించారు . ఈ సందర్భంగా మస్టర్లను పరిశీలించి చదివి వినిపించారు ఈ కార్యక్రమంలొ క్లస్టర్ టీఏ.రమణారెడ్డి, పీల్డ్ అసిస్టెంట్ కొల్లూరి ప్రసన్న శ్రీనివాసులు, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి ఆనం అరుణమ్మ హాజరు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:సంగం మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశమునకు హాజరైనందుకు తనకు చాల సంతోషంగా ఉంది.జిల్లాలోని అన్ని మండలాలకు జిల్లా ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘం, జిల్లా పరిషత్ జనరల్ ఫండ్స్,15 శాతం, 6 శాతంల ద్వారా మండలాలలో అభివృద్ధి పనులు చేపట్టుటకు నిధులు విడుదల చేయడం జరుగుతున్నది.సంగం మండలంనకు జిల్లా ప్రజా పరిషత్ 15 వ ఆర్థిక సంఘ నిధుల నుండి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణము కొరకు 19 లక్షలు, జిల్లా ప్రజా పరిషత్ సాధారణ నిధులనుండికమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 15లక్షలు మంజూరు చేయడమైనది. అన్ని శాఖల గ్రామ స్థాయి మండల స్థాయి అధికారులందరు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను మండలము నందలి అన్ని వర్గాల ప్రజలకు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. సంగం మండల అభివృద్ధికి జిల్లా ప్రజా పరిషత్ తరపున జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్‌గా మీకు ఎళ్ళవేళలా అందు బాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలం జడ్పిటిసి ఆర్ లక్ష్మీ సర్పంచులు, మండల స్థాయినాయకులు,ఎంపీడీవో గోపి మండల స్థాయిఅధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలోని పోకూరు, శాఖవరం, కూనిపాలెం, కొండసముద్రం తదితర గ్రామ సచివాలయపరిధిలో జగనన్న సురక్ష అవగాహన సదస్సు కార్యక్రమం ఆయా గ్రామ సర్పంచ్‌లు మరియు ఎంఎల్‌ఓ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో వలంటీర్లు, గృహసారధులు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి జేసీఎస్ మండలకన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు మరియువైసీపీ సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు హాజరై మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా మొదటి అడుగు గ్రామ వలంటీర్ల వ్యవస్థ తొలి అడుగు గ్రామ సచివాలయంలో స్థాపన ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో దాదాపుగా 35 సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. సంక్షేమ పథకముల ద్వారా 98 శాతం లబ్ధిదారులకు న్యాయం జరిగిందని తెలిపారు. ఇక మిగిలిన రెండు శాతం అర్హులైన లబ్ధిదారులకు ఏ ధ్రువీకరణ పత్రములు లేకుండా, సంక్షేమ పథకాలు పొందలేని వారికి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది నేరుగా ప్రతి ఇంటింటికి సందర్శించి, వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రములు పొందుటకు తగు సహాయం చేస్తారని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 సర్టిఫికెట్లను ఉచితంగా జారీ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పఠె జగదీష్,లింగాబత్తిన మాల్యాద్రి,అత్తోట చెన్నయ్య,నవులూరి హాజరత్తయ్య,గద్దం మాధవరావు, గద్దం శివరామయ్య,మన్నం వెంకట రమేష్,నరసింహారావు,దామా వెంకటేశ్వర్లు,దివి వీరయ్య సచివాలయ కన్వీనర్లు, సచివాలయసిబ్బంది,వలంటీర్లు, గృహసారధులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో జగన్ పరిపాలన సంతృప్తికరం

విశాలాంధ్ర -కలువాయి : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన పట్ల ప్రజలకు నూటికి నూరు శాతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని నెల్లూరు జిల్లా కలువాయి మండల జేసీఎస్ కన్వీనర్ మదాసు యజ్ఞ పవన్ తెలిపారు.కలువాయి మండలం కుల్లూరులో ఆయన మీడియా తో మాట్లాడుతూ పేదవాడికి మంచి చేయాలని ఆలోచన చేస్తూ, తపన పడుతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేవని, 2750 రూపాయలు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం కూడా మన రాష్ట్రమేనన్నారు. మన దరిదాపుల్లో కూడా ఏ రాష్ట్రాలు ఇంత పెద్ద ఎత్తున పింఛన్ ఇవ్వడం లేదని చెప్పారు. ఒకటో తారీకు రాగానే ప్రతి గడపకు ఉదయాన్నే వచ్చి తలుపు తట్టి మరీ పింఛన్లు అందిస్తున్నామని, ఒక పింఛన్ల పంపిణీకే నెలకు 1800 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని తెలిపారు. అలాగే విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి నాడు నేడు, అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. అలాగే వైయస్సార్ చేయూత, ఆసరా, రైతు భరోసా, ఈబీసీ నేస్తం, కాపు నేస్తం, జగనన్న తోడు, చేదోడు వంటి పథకాలను అమలు చేస్తూ పేదవాడికి ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మీ కుటుంబంలో మంచి జరిగి ఉంటే నన్ను ఆశీర్వదించండి అని ధైర్యంగా అడిగిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం కట్టుబడి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. 2024 ఎన్నికల్లో కూడా మీ ఆశీస్సులు అందించి, అండగా నిలవాలని, మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు మీ వంతు కృషి చేయాలని ప్రజలను కోరారు.

నేడు మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-లింగసముద్రం:మండల పరిధిలో ఈనెల 1 శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభమవుతుందని మండల పరిషత్ అధికారి శేషబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని రెండు బృందాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయని తెలిపారు. మండల పరిషత్ అధికారి ఒక బృందం తాసిల్దార్ మరో బృందం ప్రజాప్రతినిధులతో కలిసి సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేయబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.

చార్జీలను తగ్గించుకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం:వామపక్ష పార్టీలు

అప్పులకోసంజగన్ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు -విద్యుత్ భవన్ ఎదుట వామపక్షాల ధర్నా

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు::విద్యుత్ సంస్కరణల పేరుతో పెంచినచార్జీలనుతక్షణమే తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో,శుక్రవారం స్థానిక వేదాయపాలెం సెంటర్ లోని విద్యుత్ భవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజలపై అదనపు విద్యుత్ భారాలు మోపద్దంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణ బిల్లును దేశంలోని అన్ని రాష్ట్రాలు వ్యతిరేకించాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఈ బిల్లును జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి అప్పులను తీసుకువచ్చేందుకు, ఈ బిల్లును వైసీపీ ప్రభుత్వం అమలుపరిచిందా అని ప్రశ్నించారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర విధి విధానాలతో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు సామాన్యులకు అందని రీతిలో ఆకాశాన్ని అంటేయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటితోపాటు నూతనంగా సంస్కరణల పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలు, ప్రజల పై అదనపు పెనుబారాలను మోపిందని ఆరోపించారు. మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు సామాన్యుల పరిస్థితి, వైసిపి ప్రభుత్వంలో తయారయిందని ఎద్దేవా చేశారు. ఇటువంటి ప్రభుత్వ విధానాలతో పేద, మధ్యతరగతి ప్రజలు జీవించడమే కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్కరణ పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఫిక్స్ ట్రూఆఫ్, సర్వీస్, ఇందన సర్దుబాటు తదితర పేర్లతో, వైసీపీ ప్రభుత్వం సామాన్యులపై విద్యుత్ భారాలు మోపిందన్నారు. సంస్కరణల పేర్లతో వైసీపీ ప్రభుత్వం సామాన్యుల పై మోయలేని భారాలు మోపిందన్నారు. ఇప్పటికే పెరిగిన ధరలతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. పెరిగిన ధరలతో పాటు అదనపు విద్యుత్ చార్జీల పేరుతో, వైసీపీ ప్రభుత్వం సామాన్యుల నుంచి దోపిడీకి పాల్పడుతుందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రవేశ పెట్టిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ భవన్ టెక్నికల్ ఏఈ ఎస్.బాలచంద్రకు వినతి పత్రం అందజేశారు. సిపిఐఎంఎల్ నాయకులు సాగర్ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ బిల్లులను తక్షణమే తగ్గించకుంటే దసలవారి ఉద్యమ పోరాటాలను తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ భవన్ టెక్నికల్ ఏఈ ఎస్.బాలచంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అరిగెల నాగేంద్ర సాయి, సయ్యద్ సిరాజ్, శాన్వాజ్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి రామరాజు,సిపిఐనెల్లూరు రూరల్ మండలం సహాయ కార్యదర్శి ఆదినారాయణ సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్ర ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్.మున్నా,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె ఆంజనేయులు షేక్.ముక్తియార్ ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి అహ్మద్, లీల మోహన్ సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, జినాగేశ్వరరావు,కాయిన్ సీనయ్య, సూర్యనారాయణ సిపిఐ ఎంఎల్ నాయకులు లక్ష్మణ రెడ్డి,కొండయ్య ఐఎఫ్టియు నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలి

విశాలాంధ్ర - కావలి: వామపక్ష పార్టీల పిలుపు మేరకు పెంచిన కరెంటు చార్జీలను, ట్రూ అప్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కావలి పట్టణంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద నుండి పొట్టి శ్రీరాములు బొమ్మ వరకు తిరిగి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ప్రదర్శన చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో డిఏఓ సుబ్రహ్మణ్యం కి వినతిపత్రం అందజేశారు. అనంతరం వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల పరిపాలనలో 8సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై భారాన్ని మోపిందన్నారు. ఇప్పటికీ పెరిగిన కరెంటు చార్జీలు ప్రజలు కట్టలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. మరలా ఇప్పుడు మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ట్రూ ఆఫ్, సర్దుబాటు చార్జీల పేరుతో కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై విపరీతమైన భారాన్ని మోపిందన్నారు. పెరిగిన కరెంటు చార్జీలు కట్టలేక ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం ప్రజలకు చెప్పింది ఒకటి చేసేది మరొకటిగా ఉందన్నారు. ట్రూ అప్ సర్దుబాటు చార్జీలను, ఇతర యూజర్ చార్జీలను వెంటనే ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో తగిన సమయంలో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కే.నాగరాజు, సీపీఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ సహాయ కార్యదర్శి బోస్, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య నాయకులు సిపిఎం నాయకులు జి.మధుసూదన్ రావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కే భాస్కర్, స్త్రీ విముక్తి సంఘటన నాయకులు ఎల్ శ్యామల, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు జి.రవికాంత్, సిఐటియు నాయకులు కే.జాన్, పి రత్నం, వామపక్ష పార్టీల కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ ను పెంచాలనని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లోని డాక్టర్ రామచంద్రా రెడ్డి భవనం నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి నాగేశ్వర రావు మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతలుగా మిగిలింది తెలంగాణ రాష్ట్రంలో 13500 రూపాయలు ఇస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం 11,500 మాత్రమే ఇస్తున్నారని అన్నారు.2020వ సంవత్సరము నుండి జిల్లా వ్యాప్తంగా రావలసిన పెండింగ్ జీతాలను వెంటనే ఇవ్వాలని వారు కోరారు ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని వారు కోరారు అంగన్వాడీ వర్కర్లు సీనియార్టీ ప్రకారం జీతాలు పెంచాలని వారు వారు డిమాండ్ చేశారుకావున అంగన్వాడి సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ జులై నెల 10,11 తేదీలలో 36 గంటలు పాటు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు పి.కామాక్షమ్మ బి. రజిని నాయకులు కల్పన,హేమ, మల్లెమ్మ, భాగ్యమ్మ లక్ష్మి, రమాదేవి, మాధవి, కళ్యాణి, మైథిలి,సుప్రజా తదితరులు పాల్గొన్నారు.

విట్స్‌లో ముగిసిన సిబ్బంది శిక్షణ సదస్సు

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని పిబిఆర్ విట్స్ కళాశాల ప్రాంగణంలో "ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ లో ప్రస్తుత పోకడలు: పరికరాల మోడలింగ్ మరియు సంకేతాల పరిస్థితి" అనే అంశం పై ఈ నెల 26 నుంచి 30 వరకు జరిగిన సిబ్బంది శిక్షణ సదస్సు శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈ సదస్సు లో పాల్గొన్న సిబ్బందికి సర్టిఫికేట్లు అందచేశారు. మన దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 30 మంది ఆచార్యలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పిబిఆర్ విట్స్, జెయన్ టియు అనంతపూర్ ఫాకల్టీ డెవలప్మెంట్ సెల్ సంయుక్తంగా నిర్వహిస్తుంది. ముఖ్య వక్తలుగా ఐఐటి తిరుపతి కి చెందిన డాక్టర్ విక్రమ్ కుమార్ పూడి, యస్వి యూనివర్సిటీ కి చెందిన డాక్టర్ యస్. నారాయణ రెడ్డి, తిరుపతి కి చెందిన యన్ఎఆర్ యల్ సైంటిస్ట్ డాక్టర్ యమ్ దుర్గారావు, బార్క్ సైంటిస్ట్ జగనాథ్ రాజు, హైద్రాబాద్ డిఆర్ డిఓ సైంటిస్ట్ డాక్టర్ మహేష్, విశాఖపట్నం కు చెందిన ఎస్ ఎస్ టీ ఎల్ సైంటిస్ట్ రాంబాబు, యన్ఐటి వరంగల్ కు చెందిన డాక్టర్ టి. కిషోర్ కుమార్ వంటి ప్రముఖ విద్యాధికులు, సైంటిస్ట్ లు శిక్షణ ఇచ్చారని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. స్రవంతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ యమ్ హెచ్ రాజీవ్ తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సైంటిస్ట్ దుర్గారావు మాట్లాడుతూ ఇంతమంది సైంటిస్ట్ లతో శిక్షణ ఇప్పించడం చాలా అరుదుగా జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దత్తాత్రయ శర్మ మాట్లాడుతూ జెఎన్టియు వారు తమ కళాశాలకు ఈ అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, నిర్వాహకులను, పాల్గొన్నవారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ యన్ శ్రీనాథ్ రెడ్డి, వి.వి. సునీల్ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం



విశాలాంధ్ర -కలువాయి : కలువాయి మండలం లోని చీపి నాపి,పెన్నబద్వేల్ సచివాలయలను పరిశీలించారు.అనంతరం సిబ్బంది పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూలై 4 నుంచి క్యాంపులు ఏర్పాటు చేసే సమయానికి ప్రతి కుటుంబానికి టోకెన్లు అందజేయాలని, అలా చేయని పక్షంలో సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో సర్వే పనితీరును పరిశీలించి లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. ప్రతి కుటుంబానికి అవసరమైన ధ్రువపత్రాలను అందజేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. కుల,ఆదాయ,మరణ ధ్రువీకరణపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేయాలి

: కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర నెల్లూరు రూరల్ నియోజకవర్గం కాకుపల్లికి వస్తున్న సందర్భంలో రూరల్ కు సంబంధించిన సోషల్ మీడియా టీం చక్కటి సమన్వయంతో మరింత క్రియాశీలకంగా పనిచేయాలని టిడిపి జిల్లా నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నెల్లూరు రూరల్ సంబంధించిన సోషల్ మీడియా నేతలు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మూడు నాలుగు తేదీల్లో సోషల్ మీడియా సభ్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం నుంచివారికితమ వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అన్ని సామాజిక మాధ్యమాల్లో నారా లోకేష్ పాదయాత్రకు సంబంధించిన వార్తలను ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం సోషల్ మీడియాకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు షంశుద్దీన్, తిరుమల నాయుడు, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, మదన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సయ్యద్ అన్వర్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

రాష్ట్ర అధికార ప్రతినిధి ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ రఫీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : బక్రీద్ పండుగ రోజున మాచర్ల పట్టణానికి చెందిన సయ్యద్ అన్వర్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ ముస్లిం సమాజం పై ప్రభుత్వం కక్ష కట్టింది అని బక్రీద్ పర్వదినాన మైనారిటీ నాయకుడిని అక్రమంగా పోలీసులు తీసుకు వెళ్లడంపై తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి లిషేక్ రఫీలి లిమండిపడ్డారు.మాచర్లపట్టణానికి చెందిన టీడీపీ మైనార్టీ నాయకుడు సయ్యద్ అన్వర్ బాషాను బుధవారం రాత్రి పోలీసులమని చెబుతూ మఫ్టీలో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు తీసుకువెళ్లారని కుటుంబసభ్యులు ఆరోపించిన నేపథ్యంలో రఫీ తీవ్రంగా స్పందిస్తూ రాష్ట్రంలో రోజు రోజుకూ శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయన్నారు. మొన్న జరిగిన మాచర్ల ర్యాలీలో చురుకుగా పాల్గొన్నాడని కారణంతో తెలుగుదేశం పార్టీ మీడియా

పసుపులేటి పాపారావుకి డాక్టరేట్

విశాలాంధ్ర-కందుకూరు: ఒంగోలు పీజీ సెంటర్లో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌కు చెందిన పరిశోధనా విద్యార్థి పసుపులేటి పాపారావుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంనుండి డాక్టరేట్ పట్టా లభించింది. ఈ మేరకూ విశ్వవిద్యాలయం రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ పి. కిరణ్మయి నోటిఫికేషన్ విడుదల చేశారు. పీజీ సెంటర్ లోని అసిస్టెంట్ ప్రొఫెసర్, గైడ్ - రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్. ఏ. అమృతవల్లీ దేవి పర్యవేక్షణలో లి"ఎ స్టడీ ఆన్ ఏమోషనల్ ఇంటలిజెన్స్ అండ్ అకడమిక్ స్ట్రెస్ యమాంగ్ ఇంటర్మీడియట్ స్టూడెంట్స్"లి (ఇంటర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పై విద్యాపరంగా ఒత్తిడి, భావోద్వేగ మేధస్సు) అనే పరిశోధనకు పీహెచ్డీ డిగ్రీ పొందారు. అన్నామలై విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ హిస్టరీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఈడీ, మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి ఎమ్మెస్సీ సైకాలజీతో పాటు, వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఫీల్ పూర్తి చేసి, రాష్ట్ర స్టేట్ ఎలిజిబుల్ టెస్ట్‌లో క్వాలిఫై అయిన పసుపులేటి పాపారావు పలు కోచింగ్ సెంటర్లలో పని చేశారు. ఈ సందర్భంగా పసుపులేటి పాపారావు ను అతని చిన్ననాటి స్నేహితులు, కుటుంబ సభ్యులు, పలువురు పరిశోధనా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాపారావు కి అభినందనలు తెలిపారు.

నేడు జగనన్న సురక్ష కార్యక్రమం: ఎంపీడీఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: నేడు ఉదయం 9 గంటలకు పోలిని చెరువు అయ్యవారిపల్లి సచివాలయంలో లిజగనన్న సురక్ష కార్యక్రమము జరుగుతుందని ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అర్హులు అయిన వారికి ధృవీకరణ పత్రములు లబ్ధిదారులకు అందజేయబడుతుందని తెలిపారు. కనుక ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు హాజరు కావలేనని తెలియజేశారు.

బాల గురవారెడ్డిని పరామర్శించిన కామేపల్లి

విశాలాంధ్ర- వరికుంటపాడు: కాలుకు స్వల్ప గాయమై విశ్రాంతి తీసుకుంటున్న మండల కన్వీనర్ బాల గురువారెడ్డిని పరామర్శించిన సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం, జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర. ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు, వరిగుంటపాడు సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ శ్రీనివాస్, పలువురు మండల నాయకులు పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత

విశాలాంధ్ర - కావలి : స్థానిక పొట్టిశ్రీరాములు ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ప్రతిభా పురస్కార కార్యక్రమం జరిగింది. విశ్రాంత లెక్చరర్ ఎం.వి.ప్రసాద్ రావు సతీమణి దివంగత బి.వి.రత్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పదవతరగతి చదివి ఉత్తమ మార్కులు సాధించిన వారికి పురస్కారాలు అందజేశారు. పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సుబ్బారావు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాదికారి షేక్ ఖాదర్ బాష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉన్నత శ్రేణి ఉపాధ్యాయుల బోధన ఉన్నందువలన విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తున్నారన్నారు. క్రమశిక్షణ తో ఇష్టపడి, కష్టపడి చదివి ఉపాధ్యాయులకు, మీ తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత లెక్చరర్ ఎం.వి.ప్రసాద రావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జి.అమరజ్యోతి, వైస్ చైర్మన్ ఘనీ బాష, ప్రియ దర్శిని మహిళా మండలి అధ్యక్షులు ఖాదర్ బి, ఉపాధ్యాయులు హేయ్యుల్ హయ్యుమ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలపై భారాలు ప్రభుత్వానికి మంచిది కాదు

విశాలాంధ్ర - కావలి: పన్నులు, చార్జీలు పేరుతో ప్రజలపై భారాలు మోపడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి పద్దతి కాదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కే. నాగరాజు, సహాయ కార్యదర్శి బోస్ తెలిపారు. కరెంట్ చార్జీల పెంపును నిరసిస్తూ శుక్రవారం కావలి ఎంపిడివో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వివిధ పన్నుల పేరుతో ప్రజల సొమ్మును జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారన్నారు. ప్రజల పై మోపిన ట్రూ అప్ సర్దుబాటు చార్జీలను వెంటనే ఉపసంహారించుకోవాల అన్నారు.

గ్రామ రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-వరికుంటపాడు: మండలంలోని కొండాయపాలెం గ్రామ పంచాయతీ రెవెన్యూ సదస్సు స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నాడు మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రమాదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో భూ సమస్యల పై జిల్లా కలెక్టర్ హరి నారాయణ దృష్టి పెట్టి ఆయన ఆదేశాలతో మండల ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సులో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని రైతులు తమ యొక్క భూ సమస్యల్లో ముఖ్యమైన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగల్ లో పేరు నమోదు, పట్టా లేదా అనుభవదారులు లో పేర్లు తప్పు ఉన్న, కుటుంబ వారసత్వ బాగా పంపకాలు, ఆధార్ సీడింగ్ మరియు సాదా బైనమా తదితర సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఆమె కౌలు రైతు కార్డులు పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులుకు ఎవరికైనా కౌలు రైతు కార్డులు కావాలంటే భూమి యజమానితో ఇరువురు అంగీకార పత్రం తో తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే కౌలు రైతు కార్డు (సిసిఎల్‌పి) కార్డు అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా రెవెన్యూ సదస్సులో నాలుగు కొత్త ముటేషన్ కొరకు అర్జీలు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అజయ్ కుమార్

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అజయ్ కుమార్‌ని మనుబోలు మండల వైసీపీ నాయకులైన చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి మాజీ ఎంపీపీ మరియు ప్రస్తుత జడ్పిటిసి మెంబర్ చిట్టమూరు అనితమ్మ అనమాల ప్రభాకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి అజయ్ కుమార్ రెడ్డి కుమార్తె అలేఖ్య వారి మనుమడు శ్రీవెన్ రెడ్డి మనవరాలు శుక్రవారం ఇషిత శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మోహన్ శ్రీనివాసులు రెడ్డి దయాకర్ తుపాకుల గిరి తదితరులు పాల్గొన్నారు.